శ్రీ లక్ష్మీ జనార్దన చరిత్రము

శ్రీ వేంకటేశ శతకము

13290

Sree
JANARDANA CHARITRAMU
and
Sree Venkatesa Satakamu

BY

BONDADA SURYANARAYANA
CLERK P. W. D.
DOWLAISHWERAM.

FIRST EDITION 1000 COPIES.

Rajahmundry:
Printed by the Proprietors
Messrs. S. GUNNESWARA RAO BROS.,
AT THEIR CHINTAMANI PRINTING WORKS.
1913.

Price 3 Annas.

శ్రీరస్తు.

శ్రీలక్ష్మీజనార్దనచరిత్రము.

శ్రీవేంకటేశశతకము.

ఇవి ధవళేశ్వరమునందు డి. పి. డబ్లియు క్లర్కుగానున్న

బొండాడ-సూర్యనారాయణచే

రచియింపఁబడినవి.

మొదటికూర్పు 1000 కాపీలు.

రాజమహేంద్రవరము.

యస్. గున్నేశ్వరరావు బ్రదర్సువారిచే

శ్రీచింతామణీముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

1913

దీని వెల 0-3-0 అణాలు.

విజ్ఞాపనము.

శ్రీగౌతమీతటమం దమరునట్టి ధవళగిరిపై వెలసిన శ్రీలక్ష్మీజనార్దనునకు సమర్పింపఁబడిన యీకృతి శ్రీమదిందిరారమణచరణారవిందసేవాపరాయణు లగుదాసులకు మనోల్లాస జనకంబుగా రచియింపఁబడినది. విద్వజ్జనరంజక మగుగుణం బిందు మృగ్యంబు. ఈగ్రంథంబు నచ్చొత్తించుటకు మున్ను సాంతముగా వినిన శ్రీవడ్డాది సుబ్బారాయకవి గారికి వందనంబు లొనరించు చున్నాను.

ధవళేశ్వరము,
22-12-1912.

బుధజనవిధేయుఁడు,
బొండాడ సూర్యనారాయణ.

శ్రీరస్తు.

శ్రీరామచంద్రాయపరబ్రహ్మణేనమః.

శ్రీలక్ష్మీజనార్దనచరిత్రము.

శా. శ్రీరామామణితో విరుంతనగరిన్, శేషాహిపైఁ బండి యే
కారుణ్యాంబుధి భక్తసంఘముల వే, డ్కన్ గాంచి రక్షించునే
పారావారగభీరునిన్ గొలువఁగా, బ్రహ్మాదులున్ జాల ర
ద్ధీరున్ దైత్యకులాంతకున్ వరదునిన్, దీనావనున్ గొల్చెదన్. 1.

చ. కరిముఖుఁడున్ షడాననుఁడు, గంతుఁడు వేయుచుఁ జెంతనాడ నా
వరమున వారిఁ గన్గొని ము, దంబున సోలుచు భూతితోడ భూ
ధరసుత నర్ధదేహమునఁ, దాలిచి యారజతాద్రియందు శ్రీ
హరికథ లామెకున్ నుడువు, నట్టిహరున్ మదిఁ బ్రస్తుతించెదన్. 2.

క. వెన్నుని నాభిజనించిన। చిన్నికుమారునకు నతులు, సేసెద నట్పై
నెన్నద నామది వాణిన్। గ్రొన్ననఁ బోణిన్ విరించి, కూరిమిరాణిన్. 3.

క. కరిముఖు నెదలో నెంచెద। మురిపెము దళుకొత్త విఘ్న, ములఁ దొలఁగింపన్
గరములు మోడ్చెదఁ బండిత। వరులకుఁ గవులకును బెద్ద, వారల కెల్లన్. 4.

క. ఘనతరభక్తిఁ గొలుతు మ। జ్జనకునిఁ గోదండరాము, సామి, నుదారున్
జనములు పిలుచుచు నుందురు। నను నిల బొండాడ సూర్య, నారాయణనాన్. 5.

క. మనమునఁ గోరికపుట్టెన్। ఘనుఁడు జనార్దనుని భవ్య, కథ వ్రాయంగన్
దనరుచు నుండును రమతో। ననయము ధవళేశ్వరమున, నాతం డెలమిన్. 6.

సీ. సంస్కృతభాషను, జదివి యుండగలేదు గావున నాయందుఁ, గరుణఁ గలిగి
మానితగౌతమీ, మాహాత్మ్యమను నట్టి గ్రంథంబులోని యీ, కథను దాను
బఠియించి యర్థంబు, వ్రాసిచ్చె శ్రీ నున్న వేంకటాచార్యులు, వేడ్కతోడఁ
గావున నంజలిఁ, గావింతు నతనికి స్థలపురాణంబును, సంగ్రహింపఁ
జాలనైతినే యనుచింత, యేల యింక। నిదియ చాలు నంచును హరి, మదిని నిల్పి
వ్రాయఁ బూనితి నిద్దాని, శ్రద్ధగలిగి। భక్తవరులార! బుధులార!, ప్రాజ్ఞులార. 7

గీ. ఇద్ది మదమతోఁ గైకొని, యిందుఁ గల్గు। తప్పు లెన్నకుఁ డనుచుఁ బ్రార్థనమొనర్తు
నార్యవరులైనమీకును, హరికి దీని। నంకితంబుగ నొనరింతు, నధికభక్తి. 8.

కం. నరహరికిఁ ధృతగిరికిఁ। నరకారికి నిఖిలపతికి, నందిత హరికిఁ
గిరిధృతికిఁ జితబలికిఁ। మురదైత్యహారికి దరికిఁ, బోషితకరికిఁ. 9.

వ. అంకితంబుగా నారొనర్పఁ బూనిన శ్రీలక్ష్మీజనార్దన చరిత్రం బను నీచిఱుతకబ్బంబు
నకుఁ గథాక్రమం బెట్టి దనిన. 10.

సీ. సతత మేలోకంబు, శారదోపేతమై యన్ని లోకములందు, నన్నెకెక్కు-
ననిశ మేస్థలము శు, కాదుల కావాసమై యొప్పు సొంపుగాఁ, జెలగుచుండు
సుమనోయుతంబయి, చూచువారలకెల్ల కావు సదానంద, దాయకంబు
సద్విజశ్రేణి కెయ్యెడ, స్థానంబుఁ జేరంగ వాంఛించు చుండును, భావమందు
నభినవోద్యానవన మట్టు, లమరు నెద్ది। యట్టి సత్యలోకమున న, హాదిభూతి
నిండుకొలువున్న పలుకుల, నెలఁత మగని। మ్రోలనారదుఁ డొకపరి, కేలుమోడ్చి.

గీ. ఎల్లసంయములు వినుచుండ, నిట్టులనియె। నలినసంభవ నాదు ప్రశ్న మును వినుము
గౌతమీతటమందునఁ, గ్రాలునట్టి। తీర్థములలోన ముఖ్యమౌ, తీర్థ మెద్ది. 12.

చ. అనుటయు జన్నిగట్టు దర, హాసముతోడను మౌనిచంద్రునిఁ
గనుఁగొని యిట్లు పల్కెను జ, గంబునఁ గీర్తివహించినట్టి జ
హ్నుని సుతతోడఁ దుల్య యగు, చుండును గౌతమి; యానదీజలం
బున నవగాహమాడు జన, ములు కలుషాళిఁ బాయు టబ్రమే. 13.

క. గౌతముఁ డను ముని యానదిఁ। బ్రీతిగఁ గొనివచ్చెఁ గాన, విబుధవర జనముల్
గౌతమి యనుచుం బిలుతు రనుటయు। ధాతను గని నారదుండు, తగ నిట్లనియెన్. 14

గీ. ఏమికతమున గౌతమి, నిలకుఁ దెచ్చె। గౌతముఁడు నాకుఁ దెల్పు మా, కథను దండ్రి
యనుడు నారదు వీక్షించి, వనజభవుఁడు। తనయ! వినుమని దయతోడ, ననియె నిట్లు.

ఆ. వె. గౌతముండు మున్ను ఘనతరతపముఁదా। నాచరింపఁ దలఁచి, యరిగె బ్రహ్మ
గిరికినట్టు లరిగి, పరమతపోనిష్ఠఁ। బ్రొద్దు పుచ్చుచుండె, మునివరేణ్య. 16.

ఆ. వె. అతఁడు తపముఁ జేయు, నట్టి యాశ్రమమున। నితరమునులు నేఁగి, కలిమితోడ
నితని చెంతనుండి, యితనిని గొలుచుట। వలనఁ గరము మేలు, కలుగు ననుచు. 17.

వ. ఇట్లుండఁ దొల్లి వామనావతారంబున శ్రీవిష్ణుం డింద్రునికొఱకై బలిని వంచింప
బ్రహ్మాండమంతయు నాక్రమించెనని వినియుంటివిగదా. అప్పుడు నేను నాకమందు
లూదకంబుల హరిపాదారవిందంబులఁ బూజించితి. ఆవిమలజలంబులు నాలుగు
పాయలై శివుని జటాజూటంబు నాశ్రయించె. అట్లాశ్రయించిన గంగను
[illegible] బరమశివుం డొకనాఁడు [illegible] కనుఁగొని పార్వతి ఖిన్నయై

రొ ట్లయిన నగ్గంగను శివజటాజూటంబునుండి తొలఁగింపవలయుఁ దండ్రి యని
వినాయకు వేడికొనుటయు నగ్గజాననుండామె కిట్లనియె. 18

ఆ.వె. తల్లి చింతవలదు, తథ్యంబుగా నీకుఁ। గలుగు వంతఁదీర్పఁ, గలనుజుమ్మి
రొయిలుక వారువంబు, నెక్కి మును ఘోరాజిఁ। గోరియుండలేద, బుధులు వొగడ.

గీ. గాన నా కిది యొకపెద్ద, కార్య మనుచు। నెంచవలదంచు జననిని, హెచ్చరించి
కొక్కు తేజిపై హాయిగా, కూరుచుండెఁ। దల్లి దీవించుచుండ న, ద్దంతిముఖుఁడు.

గీ. అట్లువాహనారూఢుఁడై, యతిరయమునఁ। దద్దయును వేడ్కఁజేర గౌ, తమునియాశ్ర
మంబు; నటఁజేరి మానిగ, ణంబుతోడఁ। బరమమైత్రిని వర్తించెఁ, గరిముఖుండు.

ఆ.వె. అట్లు కొన్నిదినము, లాయెను నివ్వరి। వడ్లు కొన్నిదెచ్చి, వానిఁ బొలము
నందుఁజల్లి మొలక, లైనపిమ్మట నీరు। పోసిపెంచు గౌత, ముండు; తనయ. 22

కం. అనుదినము నట్లు జరుపుచు। మునినాథుం డొక్కనాఁడు, పొలమును మఱచెన్
దన కిదియే తఱియని హేర। తనయుఁడు తలపోసి కడుము, దంబలరారన్. 23

గీ. మాయగిడ్డినిఁ గల్పించి, మానిపొలము। నందుఁ జొరఁబారఁజేసిన, నలుకఁబూని
నట్లు గౌతమ మునివరుం, డభినయించి। దర్భఁగైకొని గోవు న, దల్పుటయును.

ఆ.వె. మాయమొదవుగాన, మానిమ్రోలనుజచ్చి। పడియె నంతదిగులు, వడుచు గౌత
ముండు గాంచుచుండ, మునులెల్ల హరిహరీ। గోవుసచ్చె నుండ, గూడదిచట. 25

కం. అని మును లెల్లను బల్కఁగ। విని ధూర్జటినందనుండు, వినుఁడీ మీరల్
మునులార నాదుపల్కులు। కనకాచల ధన్విజడను, గలిగిన గంగన్. 26.

గీ. ఇలకుఁ గొనితెచ్చి గౌతముం, డిచట నదినిఁ। బాఱఁజేసిన నిచ్చోటు, పావనంబు
వరలనయ్యెడుననిపల్క, మానివరుఁడు। గౌతముఁడు సన్నద్ధిపురారిఁ, గనుఁగొనంగ.

ఆ.వె. గౌతముండు సనగఁ, గైలాసగిరి కేగి। శివుఁడు మెచ్చునట్లు, సేవఁజేయ
నతని తలఁపెఱింగి, హరుఁడిచ్చె నొకపాయ। కరుణ జడనుగలుగు, గంగలోన. 28

ఉ. ఫేనచయంబు తెల్లెడలఁ, బిక్కటిలంగఁదరంగ బృందముల్
మీనచయాదులన్ గలిగి, మిక్కిలి వేడుకఁ గొల్ప బుద్బుద
శ్రేణులతోడఁ దారకల, చెన్నున మించెడి శీకరాళితో
నానది యేగుదెంచె ధర, కమ్మునివర్యునివెంటఁ బాఱుచున్. 29

కం. హరుజడ వెలువడి గౌతమి। ధరణికి నట్లరుగుదేరఁ, దద్దయు భక్తిన్
నరు లపుడు స్నానమాడిరి। దురితంబులఁ బాపు దీనితోయము లనుచున్. 30

గీ. అట్టు లానది ధాత్రికి, నతిముదమున। గౌతముఁడు దెచ్చెఁగావునఁ, గౌతమియన
నద్ది కీర్తిని వహియించె, నందుస్నాన। మెలమిఁ జేసెడివారికిఁ, గలుగుశుభము. 31

వ. అనుటయు నారదుండు బ్రహ్మ కిట్లనియె. 82

గీ. సరసిజాసన ధూర్జటి, వరసుతునకుఁ । జెల్లునే మానివర్య వం, చింప ననుడు
మందహాసంబు దళుకొత్త, నందనునకుఁ । గరుణ పెంపున నిట్లనెఁ, గమలభవుఁడు.

క. హరిహర లీలల నెన్నఁగ । హరిహరులకె చెల్లుఁగాని, యలవియె మనకున్
నరులకు మే లొనఁగూర్పఁగ । హరిహరు లిట్లాచరింతు, రాశ్చర్యముగాన్. 34

గీ. గౌరికిని గంగకును నీను, గలుగకుండఁ । జేయఁగాలేక పోయెనే, శివుఁడు పుత్ర
నరుల మేలును దలపోసి, ధరకు నదినిఁ । దెచ్చుటకు నిట్లు సేసెన, ద్దేవుఁడహహ. 85

ఉ. గాన కుతర్కవాదములఁ, గాలము వ్యర్థము చేయకుండ నే
మానవుఁడైన నేమి తన, మానసమందున విష్ణుశంభులన్
మానక భక్తితోఁ గొలువ, మంచిగుణంబులఁ బొందు నాపయిన్
వానికి మోక్షమున్ గలుగు, వాస్తవమియ్యది మానికుంజరా. 36

వ. అదియట్లుండె గౌతమమునీంద్రుఁ డవనికి గౌతమీనదిఁ దెచ్చెనని చెప్పియుంటిఁ గదా. తన్నదీతటంబున ననేకతీర్థంబు లమరుచుండు నందు వ్యాసకృతజనార్దన తీర్థంబు ముఖ్యంబు. తద్వృత్తాంతంబు వివరింతు. దాన నీవడిగిన యర్థంబును దేటపడు. సావధానచిత్తుండవై వినుము. 37

గీ. మున్ను నాముఖగహ్వరం, బులను వెడలి । యాగమంబులు నలుకడ, లాక్రమించె
వాని దైనట్టి తేజంబు, వలన మాని । గణమునకు నవి వశ్యంబు, గాకయుండె. 38

ఉ. వానినిఁ బొంద, డెందమున, వాంఛను మానక యున్న యట్టి య
మ్మానుల కాంక్షఁ దీర్పఁగ ర, మారమణుండు కృపాంతరంగుఁడై
పూనికతోడ వాని నొక, ప్రోవుగఁ జేసె శిలోచ్చయాకృతిన్
గాన జనార్దనాద్రి యనఁ, గా నుతి గాంచెను నమ్మహీధ్రమున్. 39.

గీ. అట్టులాచతుర్వేదము, లద్రిరూప । మగ నొనరఁ జేసి కరుణాప్ర, పూర్ణుఁ డగుచు
లలనతోఁ గూడి శ్రీహరి, నిలచె నచట । శ్రీజనార్దనాభిఖ్య న, శేషగరిమ. 40.

ఉ. ఆతఁడె బాదరాయణమ, హాముని యాగిరి కేగుదెంచి య
త్యాతతభక్తితో శిఖరి, యందలి నాలుగుతున్కలన్ గడున్
బ్రీతి నెలర్పఁగాఁ గొనుచుఁ, బృథ్వి కొసంగెను బ్రాతమిన్కలన్
బూతచరిత్రుఁ డమ్ముని వి, భుండు జనాళి శుభంబుఁ గోరుచున్. 41

గీ. జగమునందు సత్కార్య మె, చ్చటను జరుగు । నది హరిప్రేరితంబని, యాత్మనమ్ము
జగమునందు దుష్కార్య మె, చ్చటను జరుగు । నద్ది దానవప్రేరితం, బనుచు నమ్ము. 42

చ. హరి కరుణాసముద్రుఁడు మ, హాత్ముఁడు మర్త్యులఁ బ్రోవ నెంచి యీ
ధరణి న నేక భాగములఁ, దా వసియించుచు నుండు లక్ష్మితో
నరు లెవ రేని భక్తిహరి, నాముము చింతనఁ జేయుచుండ ర
న్నరులు భవాబ్ధి దాటుటకు, నావ యగున్ హరి మానితల్లజా. 43

క. భవశేశ్వర మనుపేరన్। భువి గౌతమి యొడ్డునందుఁ, బ్రోలొకటి తగున్
బ్రవిమల మగు నచ్చోటున। నివసించు జనార్దనుండు, నిత్యము గిరిపై. 44

క. ఆనగము వేదమయమయి। జానుగ వెలుగొందు కతన, సంయము లచ్చో
దీనజనావను శ్రీహరి। నానందముతో భజింతు, రనుదిన మందున్. 45

క. వేదవ్యాస మునీంద్రుఁడు। వేదంబుల నావిధమున, విభజించియు న
త్యాదరమున నానగమున। నాదట వసియించు హరికి, నానతుఁడయ్యెన్. 46

వ. అట్లాంతుం డై శంఖచక్రగదాదిసాధనోత్కరపరివృతుండును, జతుర్భుజుండును। శ్రీధరుండును, భక్తవత్సలుండు నైనయాజనార్దనదేవు ని ట్లని స్తుతియింపఁదొడంగె.

శ్రీజనార్దనస్తోత్రము.

మత్తకోకిల. దేవదేవ మహానుభావ ను, తింతు నే నలిదీనుఁడన్।
గావుమీ నను బ్రేమతోడను, గంజనేత్ర జనార్దనా
నీవ ప్రాపని నమ్మియుంటిని, నిత్యమున్ మదిలోపలన్
నీవ సర్వము నీప్రభావము, నే నుతింపఁగ శక్యమా. 48

మత్తకోకిల. దుష్టదానవకోటి నెప్పుడు, దోర్బలంబునఁ ద్రుంచుచున్
శిష్టసంహతి బ్రోచుచుండు వ, శేషసత్కరుణామతిన్
గష్టపెట్టక నన్ను వేగము, గాచి నీదరి జేర్పుమా
సృష్టికర్త రమాధవా పర, సీరుహాయతలోచనా. 49

మత్తకోకిల. మీనరూపముఁ బూని రోషము, మీఱ దానవవీరు నం
భోనిధిన్ దునుమాడి బ్రహ్మకు మోదమున్ సమకూర్పవే;
వానికిన్ మదిలోనఁ గల్గిన, వంత మాన్పవె; వేదముల్
దానవాంతక నీకతంబున, ధాతఁ క్రమ్మఱఁ గైకొనెన్. 50

మత్తకోకిల. వేలుపుల్ దనుజుల్ జనార్దన, వేడ్కమీఱ సుధార్థులై
పాలవెల్లిని మంథరాద్రిని, బాదుకొల్పుచు వాసుకిన్
గేలఁ గైకొని త్రచ్చునప్పుడు, క్రిందుగా గిరి మున్గఁ దాఁ
బేలవై బలుమూపుపైఁ గదుఁ బేర్మిమై గిరిఁ దాల్పవే. 51

మత్తకోకిల. చాపచుట్టిన భంగిఁ జుట్టియు, క్ష్మాతలంబును జంకలోఁ
బాపకర్ముఁడు హేమనేత్రుఁడు, బల్మితో నిడి క్రూరుఁడై
గోపమారఁగ నేగుచుండఁగఁ, గ్రోడరూపముఁ బూని యు
ప్పాపినిన్ దునుమాడి యొప్పటి, భాతి నిల్పవె ధాత్రినిన్. 52

మత్తకోకిల. మాటిమాటికిఁ బ్రేలుచుందువు, మాధవా యని కుంఠ యే
పాటివాఁడవు చూపు మిక్కడ, పద్మనాభు నటంచు నా
ర్భాట మాడు హిరణ్యకశ్యపుఁ, బట్టి చంపవె కిన్కతోన్
మేటి శ్రీనరసింహ రూపము, మీఱఁ బ్రోవవె బాలకున్. 53

మత్తకోకిల. చారువామనమూర్తితో బలి, సన్నిధానముఁ జేరియో
ధీర మూడడుగుల్ ధరిత్రిని, దేవతాపతి మేలుకై
కోరి యాబలి దానవేంద్రునిఁ, గోపమూని రసాస్థలిన్
జేరఁజేసిన నీచరిత్రముఁ, జెప్ప సాధ్యమె శ్రీహరీ. 54

మత్తకోకిల. వీరరౌద్ర రసంబు లొప్పఁగ, వీరభార్గవరామ బల్
ఘోరమైకడు వాడియై తగు, గొడ్డలిన్ ధరియించి మున్
ధారుణీవరకోటి నాయుధ, ధారకుల్ బలి యిచ్చి యి
ద్ధారుణీతల మిచ్చినాఁడవు, ధారుణీసురకోటికిన్. 55

మత్తకోకిల. మున్ను భానుకులంబునందునఁ, బుట్టి సీతను బెండ్లియై
యన్నుతమ్ముఁడు వెంటరా జన, కాజ్ఞ దాలిచి కాననం
బెన్నియో కడగండ్ల నొందియు, నెల్లరాక్షసులన్ మునుల్
సన్నుతింపఁగ వీరరాఘవ, సంహరింపవె కిన్కతోన్. 56

మత్తకోకిల. మున్ను యాదవ వంశమందున, బుట్టియున్ హలపాణివై
చిన్నికృష్ణుఁడు తమ్ముఁడై తగఁ, జెండినాఁడవు దుష్టులన్
నిన్ను శ్రీబలభద్ర యెన్నఁగ, నేర మన్నన సేయు మా
పన్నవారణ గోత్రధారణ, పంకజాక్ష జనార్దనా. 57

మత్తకోకిల. మున్ను శ్రీకర బుద్ధరూపముఁ, బొంది తద్దయుసాయమున్
బన్నగాభరణుండవై త్ర్యల, పట్టణంబులఁ ద్రుంచుచోఁ
జెన్నుమీఱ నొనర్చినాఁడవు, శ్రీహరీ నిను భక్తితో
సన్నుతించెద శ్రీజనార్దన, సారసాయతలోచనా. 58

మత్తకోకిల. పాపసంకుల మైనధాత్రికిఁ బాగొనర్చెదు దీక్షతో
శ్రీపతీ కలికాకృతిన్ దగి, చేత ఖడ్గముఁ బూనుచున్

బాపినాఁడవు పృథ్వికిఁ గల, బాధ లెల్లను దుష్టులన్
రూపుమాపి వినష్టధర్మము, రూఢిగా నిల నిల్పుచున్. 59

వ. అని యిట్లు నిఖిలజగదుత్పత్తిస్థితిలయంబులకుఁ బరమకారణం బగు నారాయణుననంత దివ్యావతారాభివర్ణనంబు గావించి వ్యాసుం డబ్భగవంతునకు నిత్యానపాయిని యై తదనుగ్రహంబునకుఁ బురుషకారభూత యగు శ్రీజగన్మాత నిట్లని స్తుతియింపఁ దొడంగె. 60

లలితపద వృత్తము. శ్రీరమాష్టకము.

అరయఁగ విష్ణుని, యక్కునఁ బ్రేమన్ । నిరతము శోభిలు, నిన్ను భజింతున్
గరుణను బాపుము, కష్టచయంబుల్ । సిరుల నొసంగుము, శ్రీహరిరాణీ. 61

లలితపదవృత్తము.

హరి వసియించు మ, హాస్థలముల్ శ్రీ । కరముగ యొప్పును, గంజదళాక్షీ
కర మనురక్తిని, గాంతుని ప్రక్కన్ । నిరతముఁ బాయక, నీవు వసింపన్. 62

లలితపదవృత్తము.

జననిరొ నీదగు, చల్లనిచూపె । వ్వనిపయి నించుక, పాఱునొ పద్మా
సనుఁ డగు నాతఁడు, సంపద లెల్లన్ । గనుఁగొను నీదయ, కారణమమ్మా. 63

లలితపదవృత్తము.

నిను భజియించిన, నీరజనేత్రుం । డనయము సంతస, మందును దేవీ
వననిధికిన్ హరి, వచ్చి వసింపన్ । దనమది నెంచెను, దల్లిరొ నీకై. 64

లలితపద వృత్తము.

అరయఁగ నీదయ, నందని వారల్ । కరము దరిద్రులు, కారొ రమాంబా
యరయఁగ నీదయ, నందిన వారల్ । ధరణిపు లౌదురు, తథ్యము మాతా. 65

లలితపద వృత్తము.

తన దగుసృష్టిని, ధన్యమటంచున్ । మనమున నెంచుచు, మాధవుఁ డాసృ
ష్టినిఁ గనినంత వి, శేష ముదంబున్ । జననిరొ నీవు ని, జంబుగఁ బొందన్. 66

లలితపద వృత్తము.

వనజదళాక్షుని, వక్షములోనన్ । దనరు దయారస, ధారవు నీవే
మనమున నీమహి, మంబుఁ దలంపన్ । జనుల కసాధ్యము, సాగరపుత్రీ. 67

లలితపద వృత్తము.

ధరణిని సేయవ, తారము నాథుం । డురు కృపఁ దాల్చునొ, యోరుపుతో నా
దరమున నా యవ, తారము నీవున్ । గరుణను దాల్తువు, కాంతుఁడు మెచ్చన్. 68

వ. ఇట్లు వ్యాసుం డక్రమలాలను స్తుతించి తనివి సాలక క్రమ్మఱ నజ్జనార్దనదేవు
నిట్లని కైవారంబు సేసె. 69

క్రౌంచపద వృత్తములు. శ్రీజనార్దనాష్టకము.

నీరజనాభా శ్రేయము నాకున్, నిరతము నొసఁగుము, నెనరు దలిర్పన్
క్రూరుఁడ సామీ కోప మిదేమీ, కువలయమున జన, కుఁడు తన పట్టిన్
గూర్మిమి తోడన్ బెంచును గాదే, గుణములు కడుచెడు, గుణములు నైనన్
వారిని వీరిన్ జేరక నిన్నున్, వరదుఁడ వని కరి, వరద భజింతున్. 70

క్రౌంచ. నేరభవాబ్ధిన్ దాటఁగ దేవా, నిను మదిఁ గొలిచెద, నిఖిలపతీ మున్
నేరక ముప్పుల్ పొందిన వారల్, నిను హృదయమునను, నిలిపి భజింపన్
వారిజనేత్రా బ్రోవవె వారిన్, వగపులు తొలఁగఁగ, వరకృప తోడన్
జేరిమి నాపై నిల్పుము తండ్రీ, పిలచిన పలుకని, విధ మిది యేలా. 71

క్రౌంచ. భానుసమానా లోకము లెల్లన్, భవదుదరమునను, బ్రభవము నొందున్
జానుగ నిల్చున్ నాశము నొందున్, సలిలమయము లయి, జగము లడంగన్
వానిని దేవా యెప్పటి రీతిన్, వరుసగ నిలుపఁగ, వనరుహసూతిన్
దీన దయాళూ నిల్పవు గాదే, దినదినమును నినుఁ దెలిసి భజింతున్. 72

క్రౌంచ. పెక్కగు మూర్తుల్ శోభిలుచుండన్, బ్రియముగ నటువలె, బిలబిలధాత్రిన్
మక్కువతో నీ వాడుచు నుండన్, మనుజులు నినుఁగన, మఱతు రనంతా
నిక్కముగా ముల్లోకము లందున్, నెగడెడి చరముఖ, నిచయము నీవే
యక్కటికంబున్ జూపుము నాపై, హరి నిను గొలిచెద, హరి నిభశౌర్యా. 73

క్రౌంచ. దానవ వైరీ యబ్ధికుమారీ, ధవ భవదురుకృప, దడయక నాపై
మానక నిల్పన్ మ్రొక్కు లొనర్తున్, మఱవక కుమతిని, మనుపుము నన్నున్
మానితవేషా నేరుపుతో నీ, మహిమను దలఁపఁగ, స్మరహరవాణీ
జానుల కైనన్ సాధ్యమె దేవా, జడుఁడను బొగడఁగఁ, జతురత యొద్దీ 74

క్రౌంచ. ఇట్టిద వంచున్ నిన్నెఱుఁగంగా, నెవరికి వశమగు, నిలను ముకుందా
పట్టితి నీ పాదాంబుజయుగంబుల్, బలిమిని విడువను, బలితుఁడ కృష్ణా
యెట్టుల నైనన్ బ్రోవ విదేమీ, యిడుమలు దొలఁగఁగ, నెలమిని మున్ జే
పట్టవె దంతిన్ రావణు తమ్మున్, బరమపురుష హరి, బ్రవిమలతేజా. 75

క్రౌంచ. గౌతమి చెంతన్ గ్రావెడువీటన్, గలగిరిపయిఁ గడు, గనికర మారన్
శ్రీ తరలాక్షీ యుక్తుఁడవై యా, శ్రితులకు ననయము, సిరులను బెక్కుల్
ప్రీతిగ నీవే కేశవ నేఁ గో, పిని యని తలఁపక, పెనుపఁగఁ జెల్లున్
నాతరమా నీమాయ నెఱుంగన్, నళినసయనహరి, నరహరి శౌరీ. 76

క్రౌంచ. తాప భరంబుల్ బాధ యొనర్పన్, తను వలసెను గద, దనుజవిపక్షా
శోపము నాపైఁ గూడదు తండ్రీ, గొడవలఁ బడితినిఁ, గొడుకను నీకున్
శ్రీపతి నాపాపంబుల నెల్లన్ జిదుమఁగ వలయును, జిరతర సౌఖ్యం
బేపగిదిన్ నా కిచ్చెదొ దేవా, యెద నిను నిలిపితి, నిడుమలు వాయన్. 77

దండకము. శ్రీవల్లభా లోకబృందంబు నీకుక్షిలోనుండు నీవెప్పుడున్ వాని నత్యంత
వాత్సల్య మొప్పంగ రక్షింతు వోదేవ యీసర్వలోకాళికిన్ మూల మీవేనుమీ
యవ్వి నీయందు డిందున్ గడున్ లీనమై పొల్చెడున్ సర్వలోకేశులున్ సర్వ
లోకంబులున్ బ్రుంగ నేకాకృతిన్ వెల్గు దేవుండ వాద్యుండ వింద్రాదులున్ నీ
ప్రభావంబు నెన్నంగ సాధ్యంబు గాదన్న నేనెన్నఁగా నెంతవాఁడన్ మహాత్మా
గదాపాణి వైకుంఠ దామోదరా కేశవా కృష్ణ కష్టంబులన్ బాపి నేరంబులన్
సైచి సంప్రీతినిన్ జూపి రక్షింపుమయ్యా భవత్పాద పద్మంబులే దిక్కటంచున్
మదిన్ నమ్మియున్నాఁడ నత్యంత దీనుండ నాపన్నుఁడన్ నన్ను సామీ పరాకేల
రమ్మా వెసన్ బ్రోవ నోదేవతాచక్రవర్తీ సదానందమూర్తీ మృగాంకాభకీర్తీ
నమస్తే నమస్తే నమస్తే నమః. 78

మ. అని యిబ్భంగి బహుప్రకారములఁ గం, సారాతి సేవింపఁగా
వనజాక్షుండు సతీసమేతుఁడయి యా, వ్యాసున్ విలోకించి యో
యనఘా మెచ్చితి నీదు భక్తికిఁ ద్వదీ, యంబైన యీ స్తోత్రమున్
ఘనభక్తిన్ బఠియించువారలకు వే, డ్కన్ వాంఛితం బిచ్చెదన్. 79

క. పరమ ప్రీతినిఁ గోరుము। ధరణినిఁ గల యట్టి నరులు, ధన్యత నొందన్
గర మనురక్తి నొసంగద। వర మనుదుగ సుగుణసాంద్ర, వ్యాసమునీంద్రా. 80

క. అనుటయు వ్యాసమునీంద్రుఁడు। ఘ తరహర్షమును బొంది, కంజదళాక్షున్
గనుఁగొని నిన్నిటుఁ గొల్చెడి। ఘనులకుఁ గైవల్య మొసఁగఁ, గావలె ననుడున్. 81

చ. హరియుఁ దథాస్తటంచు ఘను, వ్యాసుని గన్గొని వెండియున్ మహా
దరమున నిట్లు పల్కె నిట, దానజపాదుల నిష్ఠతోడ నె
వ్వరు ననుగూర్చి సేయుదురొ, వారి యుత్సవకాలమందు న
న్నరులు మహాఫలంబును ఘ, నంబుగఁ బొందఁగలారు సంయమీ. 82

వ. మఱియు నీగౌతమీ దరి నలరునట్టి యీ తీర్థంబు వ్యాసకృత జనార్దన తీర్థంబు
నాభవదాఖ్యఁ బ ంగునని శ్రీజనార్దనదేవుం డానతిచ్చి తిరోహితుండయ్యె నంత
వ్యాసుం డజ్జనార్దనుని కరుణారసం బింత యొప్పసేయుని మనంబున విస్మితుండై
యబ్భగవంతు ననంతకల్యాణ గుణాదులు పద్యగద్యాదుల నుతియించినంగాక
జన్మంబు సాఫల్యంబు కానేరదనియు నపశబ్దంబులం గూడియు హరిచరిత్రా

లాపంబులు సర్వపాప పరిత్యాగంబు సేయఁజాలుననియుఁ జింతించి భాగవతంబు రచింపఁ దొడంగె నబ్భాగవతంబు వేదతుల్యమై యొప్పు. మఱియు నొక్క విశేషంబుగల దాకర్ణింపుము. మున్ను త్రేతాయుగంబున సీతయు లక్ష్మణుండును వెనుకొన శ్రీరామచంద్రుండు వ్యాసకృత జనార్దన తీర్థంబునకు విజయంచేయు కతన నత్తీర్థంబున కడుశోభితంబయ్యె ననఁడు నారదుండు బ్రహ్మనవలోకించి యిట్లనియె. 83

క. ద్వాపరయుగమున వ్యాసుఁడు। దీపించెనుగాన వ్యాస, తీర్థంబరయన్
ద్వాపరమున వెలయును గద। యేపగిదిని రాముఁ డటకు, నేగెనొ చెపుమా. 84.

వ. నావిని బ్రహ్మ యిట్లనియె. 85

క. ఎన్నో కృతయుగములు విను। మెన్నో త్రేతాయుగంబు, లిలపైనిట ము
న్నెన్నో కలియుగములు కడుఁ। జెన్నొందెను మఱియు నిఁకను, జెన్నొందునుతా.

ఆ. వె. ఒక్క ద్వాపరమున, నొక్క వ్యాసుని చేత।నద్ది వెలసి కరము, ఖ్యాతిఁ గాంచె
నటకు రాముఁ డేగె, నాకథ వివరింతు।వినుమటంచు నిట్టు లనియె నలువ. 87.

సీ. ఘోర రణంబునఁ, గ్రూరాత్ములగు రావణాదులఁ బరిమార్చి, మోదమంది
సద్భక్తుఁ డగు విభీషణునకు లంకాధి కారంబు సర్వంబు, గారవమున
నిచ్చి లక్ష్మణునితో, నింతితోఁ బుష్పకం బఖిలభటులు తన్ను నధికభక్తిఁ
గొలుచు చుండఁగ నెక్కి, కోసల కేగుచో నవ్విభీషణుఁడును, నతని వెంట
నరిగె సాకేతపురికట్టు, లరిగి రామ। చంద్రు పట్టాభిషేకంబు, జరుగు దనుక
నచట నివసించె భయభక్తు లలర జాన। కీశు పాదారవిందంబు, లెదను నిల్పి. 88.

ఆ. వె. రామచంద్రవిభుఁడు, రాజ్యాభిషిక్తుఁ డై। యతనిభక్తి కాత్మ, యందు మెచ్చి
వేడ్క రంగనాథు, విగ్రహం బాతని। కిచ్చెఁ బూజ సేయు, మెలమి ననుచు. 89

క. కులధనము సుమ్మి యినకుల। తిలకుల కావిగ్రహంబు, దేవమునీంద్రా
కులధనము నిచ్చె భక్తున। కలవియె పొగడంగ దశర, థాత్మజు కరుణన్. 90.

క. ఆరంగవిభునిఁ గైకొని। శ్రీరాముని ముదలఁ గొనుచుఁ జెందిన వేడ్కన్
ధీరుఁడు విభీషణుఁడు కా। వేరిపృథు గర్భమునకు, వెడలిన యంతన్. 91

ఆ. వె. గంగతోడ మున్ను, కలహించి నట్టి కా। వేరి కిడియె వరము, వేడ్కతోడ
నీదు గర్భమందు, నే నివసించెద। నంచు విష్ణుదేవుఁ డధికకృపను. 92.

గీ. అద్ది మనమందుఁ దలపోసి, యాస్థలంబు। విడువకున్నట్టి యా రంగ, విభుని తోడ
స్వామి రాకుండుటకు హేతు, వేమి యనుచు।నతని గనుఁగొని రంగేశుఁ డనియె నిట్లు.

గీ. వత్స వగవకు మున్నొక్క, వర మొసంగి। నాఁడ వింటివె యీదివ్య, నదికి నేను
నీదు గర్భంబునందున, నిలచియుందు। ననుచుఁ దత్కారణమున ని, ట్లాగ వలసె,

క. ప్రతిదినమిచ్చోటికి నీ। పతిభక్తిఁ దలిర్పవచ్చి, యర్చన సాకున్
గుతుకమునఁ జేయువలయును। మతిమంతా యింతవంక, మానుము మదిలోన్. 95.
క. నీకుశలము నే నరయుదు। నీకును లంకకును జరుగు, నిత్యశుభంబుల్
ప్రాకట లంకారాజ్యము। చేకొని పరిపాలనంబు, సేయుము ధీరా. 96.
ఆ వె. మఱియు లంకవంక, మామక ముఖకమ। లంబుఁ ద్రిప్పియును ముదంబు తోడఁ
గాచుచుండు సర్వ, కాల మంచును రంగ। విభుఁడు పలికె నల వి, భీషణునకు. 97.
వ. అంత. 98.
ఆ. వె తేజుతోడ మించు, దేవాలయంబు ని। ర్మించి రంగవిభుని, బ్రేమ తోడ
నచట నిలిపి దేవు, నందలి భక్తిచేఁ। బ్రార్థనంబు సేసె భవ్యుఁ డిట్లు. 99

వనమయూరవృత్తము ॥ శ్రీరంగాష్టకము.

దేవ నిను గొల్చెదన, దీనుఁడను బాపిన్। గావఁ దగుఁ జేరిమినిఁ గంజదళనేత్రా
నీవిమలకార్యములు, కీర్తనె నుతింపన్। దేవతల కెల్ల సుర, ధేనువవు రంగా. 100

వనమయూరవృత్తము.

భావమున నిన్నుఁ దల, పన్ గలుషరాసుల్। పోవునని యందురు ప్ర, బుద్ధులగువారల్
జీవితము ధన్యముగఁ, జేయుటకు నీకున్। శ్రీవరద సేవలనుఁ, జేసెదను రంగా. 101.

వనమయూర వృత్తము.

నీకరుణ నీకతగు, నీలఘనవర్ణా। లోకనుత యైన నది, లోనఁ గడుఁ గూర్తిన్
లోకులకు శ్రేయములు, నూల్కొనఁగ దేవా। శ్రీకమల తోడ నివ, సించితివి రంగా

వనమయూరవృత్తము.

శ్రీవనిత తోడ నల శేషుపయి నుండన్। నీవిమల విగ్రహము నేను గనుఁ గొన్నన్
దేవర మదీయమగు, దేహము గసుర్వా। టావహిల బ్రుంగె దసు, ఖాంబుధిని రంగా.

వనమయూరవృత్తము.

నీదు పదరేణువులు, నిత్యమును భక్తిన్। నాదు శిరమందున ఘ, నంబుగ వహింతున్
శ్రీదయిత పాపము హ, రింపఁగల వంచున్। వేదములు పల్కెడిని, వేడ్కమెయి రంగా.

వనమయూరవృత్తము.

శ్రీలలన పాదసర, సీరుహములొత్తన్। నీలయును ధారుణియు నిత్యము భజింపన్
గ్రాలు నినుఁ గొల్తు నను, రాగమున దేవా। యేలవలె జాలమిఁక, నేల హరి రంగా.

వనమయూరవృత్తము.

హారమణులొప్పెసఁగ, హాటకపుఁ జేలం। బూరువులఁ బొల్పెసఁగ, నుజ్వలలసత్కో
టీరరుచు లెల్లెడల తీవిగ వెలుంగన్। శ్రీరమణ పండుదువు, శేషుపయి రంగా. 106

వనమయూరవృత్తము.

ఘోరభవ కూపమునఁ, గూలితి గదా నీ। చేరువకుఁ జేర్పవలె, శీఘ్రముగ నన్నున్
నేరముల నీమదిని, నిల్పకుము తండ్రీ। కోరికలఁ దీర్చు కడుఁ, గూరిమిని రంగా. 107.

వ. ఇట్లనుదినంబును విభీషణుం డత్యంతభక్తితో శ్రీరంగనాథు సేవించుచుండ నొక్క నాఁడు. 108

గీ. ప్రియతనూభవ వింటె విభీషణుండు। పరగ గుడిచుట్టు తిరిగెడు, సమయ మందు
నతని పాదాగ్రమునను ద్రో, యంగఁ బడియె। వసుధపై నొక్క భూసుర, వర్య దకట.

క. పుడమినిఁ బడ తాడనమునఁ। బడుటయు నవ్విప్రవరుని, బంధుజనాదుల్
చిడిముడి పడుచు విభీషణుఁ। గడురయమునఁ బాశములను గట్టిరి పెలుచన్. 110

సీ. కటకట లంకాధి, కారియౌ శూరుండు పాశబంధంబునఁ, బట్టువడియెఁ
గర్మబంధంబును, గడవంగ నేర్చిన వలఁతు లెవ్వారైన, గలరె తనయ
తనభక్తు లగువారి, మనముఁ బరీక్షింప నిట్టిభంగుల లీల, లక్ష్మీశ్వరుండు
కలుఁగజేయుట గాకొండు, కలదె తలఁప। నట్లు పాశబంధంబున, నధికపీడ
దోష శోషణుఁడైన వి, భీషణుండు। పొంది రఘువరు నిట్లని, పొగడఁ దొడఁగె.

స్వాగతవృత్తము. శ్రీరామాష్టకము.

నన్నుఁ బ్రోవు రఘు, నందనరామా। సన్నుతించెదను, జానకినాథా
నిన్ను నమ్మితిని, నీకు భటుండన్। బన్నగారిరథ, పంకజనేత్రా. 112

స్వాగతవృత్తము.

ఆపదల్ గలుగు, నప్పుడు వానిన్। బాపువాఁడ వని, పల్కుదు రార్యుల్
ప్రాపు నాకనుచు, భావములోనన్। నీపదాంబుజము, నిల్పితి నయ్యా. 113

స్వాగతవృత్తము.

నీలవర్ణ నిను, నేర్తునె కొల్వన్। జాల మేల నను, సత్కృపఁ బ్రోవన్
మేలు సేయఁగల, మేటి వటంచున్। జాల నమ్మితిని, స్వాంతములోనన్ 114

స్వాగతవృత్తము.

దిక్కు నీ వనుచు, డెందములోనన్। మ్రొక్కువారలకు, ముక్తి నొసంగన్
నిక్కు మారయఁగ. నీక తగున్ నా। ప్రక్క నిల్చి యిఁక, బాపుము పీడల్. 115

స్వాగతవృత్తము.

జన్నిగట్టులను, సర్వమునీంద్రుల్। సన్నుతింప ముని, జన్నముఁ గావన్
మున్ను తాటకను, బోరునఁ గిన్కన్। మన్నిగొంటి వస, మానపుబల్మిన్. 116

స్వాగతవృత్తము.

భానువంశజ స్వ, భావముచేతన్ । నేను గ్రూరుఁడను, నీచుఁడ నాదున్
గాన సత్వగుణ, గణ్యుఁడ వౌటన్ । దీను నేలు నను, దీనదయాళూ. 117

స్వాగతవృత్తము.

నీవు దక్క మఱి, నేరరు నన్నున్ । గావఁగా గలుగు, కర్త లటంచున్
జేవ దక్కి నిను, జేరిన మాత్రన్ । గావలేదె దయఁ, గాక సురారిన్. 118

స్వాగతవృత్తము.

మున్ను నాకొలఁది, మూర్ఖగణంబుల్ । వన్నెమీఱ నిను, వారనిభక్తిన్
సన్నుతింప బహు, సౌఖ్యము లీవే । కన్నతండ్రి నను, గావఁగ రావే. 119

వ. అనియిట్లు పాశబద్ధుండైన విభీషణుండు దన్నుఁ బ్రార్థించుచున్న వాఁడని యెఱింగి భక్తపాలన-పరాయణుండగు శ్రీరామచంద్రుం డవ్విభీషణుని యాపద నివారింప సత్వరంబుగఁ బుష్పకారూఢుండగు నప్పుడు సౌమిత్రియు జానకియుఁ దన్ను వెంబడింప వారలతో గగనంబున విమానంబున విజయంచేయు తఱి. 120

క. నిలు మిచ్చట నోయినకుల । తిలకా యను మాటనువిని, దిశలెల్లను దాఁ
దిలకించి యెవరిఁ గానక । పలికినవా రెవ్వ రనుచుఁ బరికింపంగన్. 121

సీ. గగనవాణిని నేను, గాకుత్స్థకులముఖ్య వినుము నేఁ జేసెడి, విన్నపంబు
నిచ్చటఁ దనరారు, నీగౌతమీతటమం దున్న యీనగ, మందు సతము
శ్రీజనార్దనుఁ డన, క్షితిపైనిఁ బొగడొంది తరుణితో వసియించుఁ, దమ్మికంటి
గౌతమీ స్నానంబుఁ, గావించి యిద్దేవు దర్శింపు దశరథ, తనయ దానఁ
బాశబంధంబు వీడును, భక్తవరున । కీజనార్దన తీర్థంబు, నిలను మీదు
దర్శనంబునఁ బ్రఖ్యాతిఁ, దాల్చుటరుదె । రమ్యగుణసాంద్ర శ్రీరఘు, రామచంద్ర.

క. అని గగనవాణి పలికిన । విని దశరథ నందనుండు, వేడుకతోడన్
గనుఁగొన నెంచె జనార్దనుఁ । గనకాంబరుఁ జక్రధరునిఁ, గమలావరునిన్. 123

వ. అంత సాయంసమయ మగుటయు 124

చ. వనజహితాన్వయుం డిటకు, వచ్చెను గాన నవిద్య చీకటుల్
కనఁబడకుండ డాగు నిఁకఁ, గల్గును జ్ఞానమరీచు లెల్లెడన్
మనుజాలు ధన్యులౌదురను, మాడ్కినిఁ జంద్రుఁడు పూర్వదిక్కునన్
గనఁబడసాగెఁ జంద్రికలు, కన్నులపండు వొనర్చుచుండఁగాన్. 125

క. జగమంతఁ దెల్లనయ్యెన్ । వగఁజెందను దమ్మిగములు, వారని కూర్మిన్
దగఁ జెందఁ గలువపూవులు । గగనంబున నుండిజ్యోత్స్న, కడలకుఁ బర్వన్. 126

ఆ.వె. అట్టి సమయమందు, నచటికి రఘుపతి । వెడలినట్టివార్త, వినినగాన
వాయునందనుండు, త్వరితంబుగా నేగె । బంటుగాన రాము, పాలి కపుడు. 127

వ. అట్లు వని సీతారామలక్ష్మణులకుఁ దగుసేవ లొనర్చి వారిని విశ్రమింపఁజేసి తాను కావలియుండె నంత. 128

చ. కలిగె మదీయవంశమునఁ, గంజదళాక్షుఁడు రామమూర్తియై
తలపఁగ నేను ధన్యుఁడ గ, దాయని మానసమందు నుబ్బి యు
జ్జలరుహమిత్రుఁ డెంతయును, సంతస మందుచు నేడువార్వముల్
గలబలుతేరు నెక్కి యధి, కప్రభతో నుదయించెఁ దూర్పునన్. 129

క. నాలోఁ బ్రహ్మ జనించెను । నాలో నివసించులక్ష్మి, నరహరి కన్నుల్
వాలాయము నేనే యని । మేలుకొనెన్ దామరసము, మిక్కిలివేడ్కన్. 130

గీ. రాజురాకను భీతిల్లి, రాత్రియందు । సరసిజములందు డాగిన, యిరులపేరి
దైత్యు లతిగూఢరూపంబుఁ, దాల్చిరనఁగ । ఝుంకృతులతోడ వెలువడె, షట్పదములు.

క. నాతనయునందు నీకున్ । బ్రీతిగదా మేలుకొనుము, ప్రియముగ నోహో
సీతాపతియని పిలచెడి । భాతిన్ మెల్లగను మంద, పవనుఁడు వీచెన్. 132

చ. ఇనకులముఖ్యుఁ డిచ్చటికి, నింతిని దమ్మునిఁ గూడివచ్చె నీ
దినమె దినంబటంచును మ, దిన్ దలపోయుచుఁ బర్వతంబునన్
దనరెడు చెట్లకొమ్మల ము, దంబునఁ బాడుచు నున్నవో యనన్
వినఁబడుచుండె వీనులకు, విందుగఁ బక్షులకూఁత లయ్యెడన్. 133

క. గిరిపై నొప్పెడి శాఖులు । ధరణిపు కనుదమ్ములకు ముదం బొనఁగూర్పన్
వరతుహినమందుస్నానముఁ । గరమరుదుగఁ జేసినట్లు, కాంతివహించెన్. 134

క. తావులు సొంపారఁగఁ బలు । పూవులు శోభిల్లెఁ బ్రొద్దు, పొడిచినయంతన్
గోవెలలో దేవునిమెడ । నే వెలయఁగలార మనెడి, విధమున వత్సా. 135

వ. అంత సీతారామలక్ష్మణులు మేల్కాంచి గౌతమీ విమలజలంబుల మజ్జనం బాచరింప వెడలునప్పు డచ్చటి మునులును ద్విజులును దక్కంగలవారలు వారినిట్లని వినుతింపఁ దొడంగిరి. 136

ఉ. శ్రీమదనారిమిత్ర! పర, సీజదళాయతనేత్ర! కిల్బిష
స్తోమ లతాలవిత్ర! పరి, శుద్ధచరిత్ర! వినీలగాత్ర! భూ
ర్వామరవాహినీచయము, హాగమనోజ్వల వీతిహోత్ర! శ్రీ
రామనరేంద్ర! మీకు నతి, రామపతీ! కరుణాసరిత్పతీ! 137

ఉ. మానితదివ్యవేష! మిత, మంజులసూనృతభాష! కౌస్తుభా
మానవిభూష! మారుతత, నూభవతోష! సమస్తపాపసం
తానతుషారపూష! ఖల, దైత్యనిబర్హణహేతురోష! గీ
ర్వాణసమూహపోష! రఘు, రామపతీ! కరుణాసరిత్పతీ! 188

ఉ. ఆజి మహోగ్రభీమ! సము, దంచితసత్వగుణాభిరామ! వి
భ్రాజితభానువంశజల, రాశి మనోహరసోమ! రామ! సం
పూజితభవ్యనామ! పరి, పూర్ణవినిర్మలకీర్తిధామ! శ్రీ
రాజలలామ! మీకు నతి, రామపతీ! కరుణాసరిత్పతీ!. 139

చ. సదమలయోగిచిత్తజల, జాతపతంగ! దయాంతరంగ! దు
ర్మదవిబుధారివీరచ, మూరణశస్త్ర రథాంగ! నీతిగో
విదవరసంగ! రంగ! పృథి, వీతనయాహృదయాబ్జభృంగ! నీ
రదసదృశాంగ! మీకు నతి, రామపతీ! కరుణాసరిత్పతీ!. 142

చ. అతుల విపత్పరంపరత, మోంచితసూర్య, మృగేంద్రశౌర్య, రం
జిత సకలార్య, ధాత్రశశి, శేఖర సంస్తుతచర్య!, కీర్తని
ర్జితఘనసారఫేనహిమ, సింహమరాళభుజంగవర్య, ప
ర్వతనిభధైర్య, మీకు నతి, రామపతీ! కరుణాసరిత్పతీ! 141

సీ. దండంబు నీకును, దానవభంజనా దండంబు నీకుఁ గో, దండపాణి
దండంబు నీకునుఁ, దరణికులశ్రేష్ఠ దండంబు నీకు వే, దండవరద
దండంబు నీకు సీ, తామనోవల్లభ దండంబు నీకు బ్ర, హ్మాండనాథ
దండంబు నీకును, దశరథనందన దండంబు నీకు మా, ర్తాండతేజ.
భక్తవత్సల! సర్వేశ!, భవమహాబ్ధి । మునిఁగి యత్యంత తాపముల్, గనెడు మమ్ము
దీనులను బ్రోవు; రాజవె?, దేవ యాది । నారాయణుఁడవని శ్రుతుల వినంగలేదా.

గీ. శ్రీలఁ దనరెడి వైకుంఠ, సీమయందు । సిరియు ధరణియు నీళయు, సేవఁజేయఁ
బాపరాయుని సెజ్జపైఁ, బవ్వళించు । పరమపురుషుఁడ వాడవు, పార్థివేంద్ర. 143

వ. ఇట్లు రాఘవేశ్వరు స్తుతియించి జానకి యిట్లని కొనియాడిరి. 144

సీ. తమ్మిపువ్వుకంటెఁ, దద్దయు మృదువులై నీపాదములుపొల్చు; నీరజాక్షి
కటకట నీ వెట్లు, కాంతునితోఁ గూడి కంటకదుష్టమా, కానలోనఁ
జరియించినావమ్మ, జడులమా మాకొఱకిన్ని కష్టములు స, హించినావు
పరికించి చూడంగ, భర్త యేరూపంబుఁ దాల్చునో దానికిఁ, దగినయట్టి

రూపమును దాల్చి లక్ష్మిగా, రూఢిమీఱఁ । జలధిలో మమ్ము బిడ్డల, దయ దలంచి
కావుమని యెల్లకాల మే, కాంతమునను । గాంతునకుఁ దెల్పుచుండువు, గద మదంబ.

వ. అనంతరము లక్ష్మణు నిట్లని కొండాడిరి. 146

ఉ. తమ్ముఁడ వన్న నీవసుమి, తండ్రివిధంబున రామచంద్రుఁ డీ
తమ్ముని దల్లిభంగి సత, తంబును భక్తి భజింపఁగోరి ని
త్యమ్మును వారిఁ బాయవు గ, దా రఘురాముఁడు ప్రేమతోడ నో
తమ్ముఁడ తమ్ముఁడా యనుచుఁ, దమ్ములలో నిను బెద్దఁ జేయఁడే. 147

వ. తర్వాత హనుమంతు నిట్లని యగ్గించిరి. 148

ఉ. వారిధి దాఁటి రాఘవుని, వార్తను సీత కెఱుంగఁజేసి సాం
పారఁగ నామెవార్తను నృ, పాగ్రణికిన్ వెసఁ దెల్పి దైత్యులన్
బోరున ద్రుంపలేద రఘు, పుత్రుఁడు దద్దయు మెచ్చునట్లు నీ
చారుచరిత్ర మెన్నఁగ న, సాధ్యము మాకు సమీరనందనా. 149

వ. తదనంతరంబు మఱల రఘుపతి నిట్లని వినుతించిరి. 150

ఆ.వె. రామచంద్ర నీవు, రక్కసులను దున్మి । నప్పు డీపురముల, నరసినావు
దనుజవైరి యిటకు, దండకారణ్యంబు । నతిసమీపమయ్యె, నంబుజాక్ష. 151

ఆ.వె. భక్తితోడ నీకు, ఫలము నొసఁగిన । శబరి యేటిరూపు, సరగ దాల్చి
కలియు కారణమున, గౌతమీప్రవాహిని । పరమపావనంబుఁ, బొరసె నహహ. 152

వ. ఓభక్తమందార! భవదీయాగమంబున నిచ్చోటు కరముఁ బవిత్రంబయ్యె. మా జన్మంబు మిమ్ము దర్శించుటం జేసి సాఫల్యంబు నొందె నని బహుప్రకారముల శ్రీరామచంద్రు నభివందింప నతండు సంతసించి దయారసంబు చిలుక సాదర భాషణంబుల వారి కిట్లని యానతిచ్చె. 153

ఆ.వె. పరమభక్తుఁ డొకఁడు, భద్రాద్రిపైఁ గలిన్ । దివ్యమైనయొక్క, దేవళంబుఁ
గట్టఁగలఁడు నేను, గాంతయుఁ దమ్ముఁడు । హనుమఁ గూడియుండు, మచట నెపుడు.

గీ. మమ్ము సద్భక్తి దర్శించు, మానవులకు । భావజనితంబులైనట్టి, బాధలు తెగు
భవము వీడును కరము శు, భంబు గలుగు । భూతరక్షోభయంబులుఁ, బొరయ వెపుడు.

చ. మనుజులపైని విష్ణునకు, మక్కువ గావున వారిఁ బ్రోవఁగా
దనుజ విపత్తుఁ డెల్లపు డె, దన్ దలపోయుచు నుండుఁ గావునన్
మనమున దీనినిల్పి యను, మానము వీడుచు నిర్మలాత్ములై
ఘనరుహ నాభుఁ గొల్చిన భ, వం బిఁక వీడుట కేమి యబ్రమా. 156

వ. ఇట్లు దన్నుం గొల్చు మునులకు బ్రాహ్మణామలకు హిత ముపదేశించి గౌతమీ విమలజలావగాహం బొనరించి దానాదుల బ్రాహ్మణులను దక్కుంగల బీదవారలను దృప్తులం గావించి యచ్చోట నొం డశ్వత్థవృక్షంబుల నాటించి శ్రీ జనార్దనగిరి ప్రదక్షిణంబుం గావించి యద్దేవు దర్శింప నక్కడ శ్రీరంగంబున విభీషణునకుం బాశబంధంబు వీడె నట్లు కృతకృత్యుండై రాఘవేశ్వరుండు. 157

ఆ.వె. శ్రీజనార్దనాద్రి, రేయును బవలు నే।మఱక కావవలయు, మహి నటంచు
నెల్ల దేవతలకు, నింపుమీఱంగ రామ।చంద్రుం డానతిచ్చె, సదయుండగుచు. 158

ఆ.వె. వాయుపుత్ర నీవు, వారక యీగిరిం।గావవలయు మమ్ముం, గాచురీతి
ననుచుం బలుక నాతం, డా రాము నానతి।శిరమునందుం దాల్చె, సురమునీంద్ర. 159

ఆ.వె. పిదప సీతతోడం, దమ్ముతోడ శ్రీ।రామచంద్ర విభుండు, ప్రథితయశుండు
పుష్పకంబు నెక్కె, భూసురాశీర్వాద।ములు చెలంగ వాద్య, ములు చెలంగ.

క. తనయ! రథారూఢుండై। వనితకు మున్నర్గినట్టి, వనభూములు సొం
పెనయంగం జూపుచుం జేరెను। జనములు వొగడంగ ద్విపద, సాధ్య నయోధ్యన్

గీ. ఇనకులేశుండు శ్రీజనా, ర్దనునిం జూడ।నచట నాగెను గావున, నదికరంబు
గౌతమీ తటమందునం, గలుగునట్టి। తీర్థములలోన ముఖ్యమా, తీర్థమయ్యె. 162

వ. వత్సా మున్నూటయుఱువది తీర్థంబులు గౌతమీతటంబునం దమరుచుండు నందు జనార్దన తీర్థంబు ముఖ్యంబని తెలిపితింగదా. పర్వదినంబులం బ్రొద్దుట మేల్కాంచి నదియందు స్నానంబు నొనరించి "బోధివృక్షోసి బోధార్థం రామేణారోపితః పురా। భీతోస్మి భవఘోరాబ్ధేః। భవం నాశయతే నమః॥" యను మంత్రంబును జపియించుచు రామునిచే నాటంబడిన బోధివృక్షంబులవలగొని భక్తిపూర్వకంబుగ జనార్దనుని దర్శించువారలు వాజపేయంబను యజ్ఞంబు నొనరించుటవల్లనగు ఫలంబును బొందంగలవారు. మఱియు నొక్కవిశేషంబుగల దాకర్ణింపుము. కుంభజుం డచ్చటి కొకానొకప్పు డరిగి జనార్దనుని దర్శించి యద్గిరి క్రిందుభాగంబున నొక్క శివలింగంబుం బ్రతిష్ఠించె. వర్తమానకాలంబునం గలియుగంబు వసుధయందు జరుగుచున్నయది. తత్కలియుగలక్షణంబు నొకింత వివరింతు వినుము. 163

గీ. కొడుక! కలియుగమందునం, గొంతమంది। చేయరానట్టి పనులను, జేయుచుంద్రు
తలంపరానట్టి తలంపులు, తలంచుచుంద్రు। వినంగరానట్టి పలుకులు, వినుచునుంద్రు.

గీ. తల్లిదండ్రుల యాజ్ఞను, దప్పుచుంద్రు। నీతిబాహ్యులై ధరణిని, నెగడుచుంద్రు
వానయుక్తకాలంబున, వచ్చుటరుదు। శాస్త్రమార్గంబు, లెవ్వియు జరుగకుండు.

గీ. కొద్దికాలమే జీవింత్రు, కుతలమందు। పరులధనమున గాసింత్రు, పాడిదప్పి
వ్యాధులకు నెలవగుచుందు, రబలులగుచు। సారెసారెకు వర్తింత్రు, స్పర్థగలిగి.

క. కావున వారలు శ్రీహరి। భావించుట యుక్తమగును, బ్రవిమలభక్తిన్
భావించినంతమాత్రనె। శ్రీవరుని కృపన్ శుభంబుఁ, జెందుదురు సుమీ. 166

క. హరిభజనం బతిసులభము। హరిహరి యిఁక నీవ దక్క, నన్యము నేనే
మెఱుఁగనటంచును శ్రీహరి। చరణంబుల వ్రాల శౌరి, చయ్యనఁ బ్రోచున్. 167

ఆ. వె. ఇందునుండు చక్రి, యందుండడనునట్టి। సందియంబు వలదు, సర్వమయుఁడు
ఎందు నెందు వెదుక, నందందఁ దానుండు। బూర్ణుఁడగుచుఁ బరమపూరుషుండు.

గీ. పద్యగద్య గీతాదుల, వ్రాసిరైన। బిడ్డపేరును బెట్టుచుఁ, బిలచిరైనఁ
గేళవాయని విశ్రామ, కేళినైనఁ। బంకజాక్షునిఁ గొలిచినఁ, బాపహరము. 170

గీ. కంసదానవప్రముఖులు, గరుడగమను। వైరిరోధంబుఁ జాటించి, ప్రతిదినంబు
నతనిఁ దలఁచుచునుండుట, కతనముక్తిఁ। గాంచి రన హరిదాసులు, గాంచుటరుదె.

గీ. భ్రమరకీటకన్యాయంబు, పగిది హరినిఁ। బ్రతిదినంబును జింతింపఁ, బాపమతులు
పరమపావను లౌదురు, భావశుద్ధి। నందు కారణమున వింటె, యద్భుతముగ.

ఆ. వె. చిత్తశుద్ధి గల్గి, శ్రీహరిభజియింప। భవమువలని బాధ, బాయు నిజము
సద్గుణంబులెల్ల, సంఘంబులై వచ్చి। విష్ణుభక్తులందు, వెలయుచుండు. 188

గీ. ఎల్లకాలంబు బ్రతుకరీ, యిలను నరులు। దాని మదిలోనఁ దలపోసి, ధర్మమార్గ
మునఁ బ్రవర్తించి సతతంబు, వనజనాభు। భక్తి సలిపిన ముక్తి సం, ప్రాప్తమగును.

గీ. ఆలుబిడ్డలు తనవార, లనుట కల్ల। యఖిల సంపదల్ శాశ్వత, మనుట కల్ల
మనికి యిలలోన నిత్య మన్, మాట కల్ల। కంజనాభుని భక్తులు, కారు కల్ల. 175

ఆ. వె. అపుడు సురమునీంద్రుఁ, డబ్జాసనునిఁ గాంచి। వారిజాక్షభక్త, వరుల లక్ష
ణములఁ దెలుపుఁ మనుడు, నలువ నారదునితో। ననియె నిట్లు కరము, హర్షమునను.

ఆ. వె. సర్వభూతమయుఁడు, జలజాక్షుఁ డనియెంచి। వారిహృదయములను, వాసుదేవు
నరయ శక్తిగలుగు, నట్టివారిని భాగ। వతు లనంగఁ జెల్లు, వరతనూజ. 177.

క. లలివర్ణాశ్రమ ధర్మం। బుల కుచితములైన కర్మ, ములు చెడకున్నన్
జలజాక్షమయము జగమని। తలఁచు నతఁడె భాగవతుఁడు, తలపోయంగన్. 178,

వ. సూర్యోదయాస్తమయంబులన్ దినదినంబు నాయువు క్షీణించుచుండ మోహా
లతన్ జిక్కువడి సంసారాంధకార మగ్నులయి గతాగత కాలంబుల నెఱుంగక
జన్మజరారోగమరణంబులకుఁ గారణంబగు శరీరంబ మేలనుచు నమ్మి విషయాసక్తతం
జిక్కి విరక్తిమార్గంబు నెఱుంగక వర్తించు మూఢుల చెంతబోవక, సాత్వికతయు

భూతదయయును, హరికథామృతపానంబును, విషయంబుల మనంబు చేరకుండుటయు
సాధుసంగమంబును, సజ్జనమైత్రియు, వినయసంపత్తియు, విబుధ విధేయత్వంబును,
శుచిత్వంబును, క్షమయు, వేదశాస్త్రాదిపఠనంబును, నహింసయు, సుఖదుఃఖంబులందు
సమభావంబుఁ గలిగి యుండుటయు, యదృచ్ఛాలాభ సంతుష్టియు, దేవతాంత
నిందావర్జనంబును, సత్యవాక్యతయు, భాగవత ధర్మంబులని చెప్పి యిట్లనియె. 179

ఆ. వె. కరినిఁ గట్టుపోల్కిఁ, గంజాక్షు హృల్లీల| నొంగిలించి మఱియుఁ, దోరమైన
భక్తిలతల చేత, భాగవతులు కట్టు| వలలఁ బడును భక్త, వత్సలుండు, 180

గీ. గోవు వెంటను బోయెడి, కోడెభంగి| భక్తుఁ డేగిన త్రోవన, పద్మనాభుఁ
డేగు చుండును భక్తుల, కెల్ల హరియ| పరమగతియని యెఱుఁగుమా, వరతనూజ.

గీ. హరియ గతియని హృదయంబు, లందు నమ్మి| యాశలను నజ్జగించెదు, నట్టివార
లెట్టివారైన నేమి లక్ష్మీశువలన| వేగ రక్షింపఁ బడుదురు, వింతగాదు. 182

ఆ. వె. సాధులైన వారి, సదమలహృదయంబు| లందు విష్ణుదేవుఁ, డమరుచుండు
గాన విష్ణుతేజ, మూని చరింతురు| సాధులైన భక్త, జనులు వింటె. 183

ఆ. వె. విష్ణుతేజమునను, వెలయు చుందురు గాన| సాధులైనయట్టి, జనుల నలఁచు
పాతకులను నద్ది, హేతి సమానమై| భీతిఁ గొల్పుచుండుఁ, బ్రియకుమార. 184

క. ధీవర! కలికాలంబున| శ్రీవరు నెదలోన నిల్పి, సేవించునరుల్
కైవల్యము గైకొందురు| భూవలయమునందు మఱలఁ, బుట్టరు వారల్. 185

గీ. ఎలమితోడను నీకు నేఁ, దెలిపినట్టి| యీజనార్దన చరితంబు, నెపుడు శ్రద్ధ
తోడఁ బఠియించువారలు, తోయజాక్షు| కరుణకును బాత్రులగుదురు, సురమునీంద్ర.

భుజంగప్రయాతము.

సరోజాక్ష! గోవింద! సర్వేశ! కృష్ణా! | మురారీ! సదానంద, మూర్తీ! ముకుందా
శరీంద్రావనా! దైత్య, గర్వాపహారా | స్మరాకార! వైకుంఠ!, శౌరీ! రమేశా.!

ఇంద్రవజ్రము.

నీరేజనేత్రా ఘన, నీలగాత్రా | శారఙ్గధామా రిపు, కంజసోమా
శ్రీరామమూర్తీ నర, సింహమూర్తీ | సారేందుకీర్తీ సుర, చక్రవర్తీ. 188

గద్య. ఇది శ్రీరామచంద్ర పాదారవింద సేవాపరాయణ పైడిపాలగోత్ర
పవిత్ర బొండాడ కోదండ రామస్వామిపుత్ర బుధజన
విధేయ సూర్యనారాయణ నామధేయ ప్రణీతం.
బయిన శ్రీజనార్దన చరితంబునందు
సర్వమేకాశ్వాసము.

శ్రీలక్ష్మీజనార్దన చరిత్రము సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీ వేంకటేశ శతకము.

గీ. శ్రీలజనుల కొసంగుచు, సిరియు ధరయు। నీళలనయంబు రక్తితో, నినుభజింప
వలెలు నీకొనరించెద, వందనములు। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 1

గీ. నున్నవైనట్టి పాపపా, ముపుడె బండి। వరద నినుభక్తితో, భక్తవరులు కొలువ
గాలుచుందువు నిత్యంబుఁ, గమలతోడ। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 2

గీ. అంకితంబుగ నొనరింతు, నధిక భక్తి। శతక మొక్కటి నీకిదే, జలరుహాక్ష
చంద్రునకు నూలి పోఁగను, చందమునను। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 3

గీ. భవమహాంబుధి మునిఁగిన, ప్రజలకెల్ల। నీవ గతి యగుదువు గాన, నిన్నెఱింగి
సతము భజియించు వారికిఁ, గలుగు శుభము। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ.

గీ. నరులపైనీకుఁ గలిగిన, కరుణ యెఱిఁగి। వారిఁ బ్రోచెడి తలఁపుతో, వరవికుంఠ
పురము రీతిగ నెంతువు, ధరను మదిని। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 5

గీ. పట్టి కగుదువు తండ్రి రూ, పంబు నీవ। భార్య కగుదువు భర్తృరూ, పంబు నీవ
ప్రజల కగుదువు రేని రూ, పంబు నీవ। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 6

గీ. శిష్టులైనట్టివారల, సేమమెంచి। దుష్టులైనట్టివారలఁ, ద్రుంచివైచి
ధర్మమును నిల్పుచుందువీ, ధరను గృపను। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ 7

గీ. కాయ మస్థిరమా బంధు, గణము తనదు। ప్రాణమెడలంగఁ దనవెంట, రారు సుమ్ము
ధర్మమొక్కటె బాయ ద, త్తగుణమందు। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 8

గీ. మర్త్యజన్మంబుఁ బడయుట, మహికి కష్ట। మట్టి జన్మంబుఁ గాంచి ని, న్నధిక భక్తి
గొలుచుచుండెడివాఁడె పో, వలతి యగును। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ.

గీ. తొట్టి లోనున్న తనయొక్క, పట్టి వంక। దృష్టి నిడి కార్యములఁ జేయు, తెఱవ భంగి
దేహి నీభక్తి మఱవక, తిరుగవలయు। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 10

గీ. ధరణిఁ బెంపొందు సర్వభూ, తములు నీవ। గాన నఖిలభూతములందు, గరుణఁ గలిగి
సమహితత్వంబు వహియింత్రు, సత్పురుషులు। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ.

గీ. పరుల ధనముల కాశింపఁ, బాడిగాదు। పరుల నూరక బాధింపఁ, బాడిగాదు
పరుల బంధుజనులమాడ్కి, నరయ వలయు। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 12

గీ. ఈశ్వరాజ్ఞను దెలియంగ, నెవరితరము। కష్టసుఖములు కోరక, కలుగు చుండు
పోయినట్టి వస్తువులకై, పొగలరాదు। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 18

గీ. కలిమి కలనాడు గర్వింపఁ, గలుగు చేటు। లేమికలనాడు వాపోవ, లేదు మేలు
ఉభయదశలందు నొకరీతి, నుంట లెస్స। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 14

గీ. నిన్ను మది నమ్మి యుండిన, నేర్పరులకుఁ। గష్టసుఖములు సమముగాఁ, గానుపించుఁ
గలుగ నేరదు మనమునఁ, గలఁత యింత। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 15

గీ. సజ్జనులతోడ మైత్రిని, జరుప వలయు। పలువ లగువారి మైత్రినిఁ, బాయవలయుఁ
జేరి విబుధుల సేవలు, సేయవలయు। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 16

గీ. దయయు సత్యంబు మదిలోనఁ, దలఁపవలయు। క్రోధమును విడనాడుటే, గొప్పగుణము
క్షమికి సర్వకార్యంబులు, సాధ్యమగును। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 17

గీ. మకరిచే బాధపడి నీదు, మఱుఁగుఁ జొచ్చి। శరణు వేడిన కరిని స, త్కరుణఁ బ్రోచి
నట్టి నీదయారసమెన్న, నలవియగునె। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 18

గీ. పుండరీకాక్ష కృష్ణ నే, దండ వరద। యసురసంహార లక్ష్మీశ, హరిముకుంద
వంతలను దీర్చి రక్షింపు, వాసుదేవ। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 19.

గీ. జన్మమొందిన దాదిగా, జనుఁడు సకల। కష్టములకును బాత్రుఁడౌ, క్ష్మాతలమున
భవమహాంబుధి నీదనె, వ్వని వశంబు। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 20

గీ. వత్సరైయి పుట్టి గ్రహముల, వలన నరుఁడు। పాటుపెంచుచు నల్లులు, పట్టికలవ
రోదనముసేసి కొన్నాళ్ళు, బాదపడును। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 21

గీ. బాలుఁడై యుండు తఱిఁదన, పాతకులను। జదువకుండినఁ ఖలులైన, జనుల మైత్రిఁ
గలిగి యుండిన గురుఁడు శి, క్షల నొనర్చు। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ.

గీ. జవ్వనంబున నొకమంచి, జలరుహాక్షి। బెండ్లియై యామె వల్లఁ, బిడ్డలఁ గని
మునిఁగి యుండును సంసార, వనధిలోన। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ.

గీ. అంత మఱికొన్ని దివసంబు, లైన పిదప। ముదిమి కలుగంగ నొకమూల, మూల్గుచుండి
ధర్మ మొక్కటె వెంటరాఁ, దరలి పోవు। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ.24

గీ బుద్ధిమంతుఁడు గానుండు, పురుషవరుఁడు। దేహమున్నంతలో మిమ్ముఁ దలిసికొనఁగఁ
బాటుపడుచుండు శ్రద్ధతోఁ, బద్మనాభ। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 25

గీ. బాల్యమందుననో మంచి, ప్రాయముననో। ముదిమిసాటనో యెప్పుడో, పురుషునకును
ధరణిలోపల మరణంబు, తప్పదుగద। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 26

గీ. సాత్వికతయున నెఱుఁగని, జనులు భువిని। విష్ణుభక్తుల మనుచు గ, ర్వింపరాదు
పరమసాత్వికుల్ గద విష్ణు, భక్తులరయ। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 27

గీ. హరియగతి వేఱు గతిలేద, టంచు నిన్ను। మదిని నమ్మిన వారల, మఱవ వెపుడు
నెవ్వర నిను నమ్మి చెడిన మర్త్యుండు గలఁడె?। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 28

గీ. ఖలుఁడు గావునఁ బోరునఁ, గంసదైత్యుఁ। ద్రుంచినాఁడవు కినుకను, దోయజాక్ష
మామయని యించుకైనను, బ్రేమలేక। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 29

గీ. విశ్వమయుఁడవౌ నీకును, వీరుసఖులు। వారు పరులను నట్టిభా, వంబు గలదె
ఖలజనవిదారి! శిష్టర, క్షక! ముకుంద। విగత భవపాశ! తిరుపతి, వేంకటేశ. 30

గీ. శత్రునకుఁ దమ్ముఁడల విభీ, షణుఁడు నిన్ను। శరణటంచును జేరంగఁ బరమకరుణ
నభయ మొసఁగితి వాతని కబ్జనాభ। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 31

గీ. భృత్యుఁడైనట్టి పార్థుని, పెంపుఁ గోరి। యతని సారథివై యుద్ధ, మందు జయము
నతని కొసఁగంగ లేదె యా, త్మాదరమున। విగత భవపాశ! తిరుపతి, వేంకటేశ. 32

గీ. ఎల్లవారల సేమంబు, నెదనుఁ గోరి। జనహితుండవగు నీవు, జన్మమెత్తు
చుందు వంశజాదులయందు, నో మురారి। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 33

గీ. వేదములఁ దొంగిలించిన, విబుధవైరి। సోమకాసురుఁ ద్రుంపవే, సొబగు మీఱ
జలచరాకృతిఁ దాల్చి, జలధిలోన। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 34

గీ. కమఠరూపంబుఁ దాల్చి, కడలిలోన। మునిఁగినట్టి పర్వతమును, మూపునందు
దాల్పగాలేదె క్షీరాబ్ధిఁ, ద్రచ్చుతఱిని। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 35

గీ. ధరణిఁ దనచంక నిడికొని, దైత్యుఁ డుఱుగఁ। గ్రోడమూర్తివై దానవుఁ, గూల్చి ధరను
గొమ్మునను నిల్పగా లేదె, కూర్మితోడ। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 36

గీ. భక్తుఁడైనట్టి ప్రహ్లాదు, బాధపెట్టు నసురుఁ బరిమార్పగాలేదె, యమరులెన్న
నరమృగేంద్ర రూపంబు ఘ, నముగఁ దాల్చి। విగత భవపాశ తిరుపతి వేంకటేశ.

గీ. వామనుఁడవయి బలిచక్ర, వర్తిపాలి। కరిగి యాతని వంచించి యమరనాథు
భీతిఁ దీర్పంగ లేదె సం, ప్రీతితోడ। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 38

గీ. దశరథునకును బట్టివై, ధర జనించి। రక్కసుల తోడి రావణు, రణములోనఁ
జంపి ధాత్రికి మేలు నొ, సంగినావు, విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 39

గీ. వీరభార్గవ మూర్తివై, ధీరసమర। కోవిదు విఱుగఁగ రాజులఁ, గూల్పలేదె
భూసురుల కిడలేదె యీ, పుడమి నెల్ల। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 40

గీ. మున్ను బలరామ మూర్తివై, పుడమిఁ బుట్టి। కృష్ణుఁడను జోడై యొప్ప నీ, క్షితితలంబు
నందుఁ గలిగిన దుష్టుల, నణఁచ లేదె। విగత భవపాశ తిరుపతి. వేంకటేశ. 41

గీ. హరుఁడు త్రిపురాసురుల నాజి, యందుఁ గ్రుంగుచు। పుడు శ్రీబుద్ధమూర్తివై, యతనికి జయ
మొసఁగఁగా లేదె దయతోడ, బిసరుహాక్ష। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 42

గీ. కల్కిమూర్తివై ధరలోనఁ, గలియుగమున। నఖిల దుర్మార్గవర్తుల, నరసి యరసి
సంహరించిన మేటివి, జలరుహాక్ష। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 43

గీ. జన్మపావన మగునట్లు, సర్వకాల। ములను నీభక్తి సల్పెడి పురుషవరులు
భవమహాంబుధి తరియింత్రు, ప్రాజ్ఞులగుచు। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 44

గీ. ఎట్టివానిని రక్షింప, నెంచినావొ। యట్టివానిని సకలమై ట్టికష్ట
వితతిలోనుంచి బ్రోతువు, పిదప వాని। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 45

గీ. వారివారల యిష్టమై, వతము లిలను। భిన్నముగనున్న నేమాయె, నిన్నె సేరు
వారి కొనరించు పూజలు, వాసుదేవ। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 46

గీ. తనకుఁ దెలియక బుధులు సె, ప్పినను వినక। ధనమదమునఁ బల్కార్యముల్, తప్పఁజేయు
వాఁడు పొందుచునుండును, వంతలెపుడు। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ 47

గీ. సఖులయెడ సోదరస్థితి, జరుపవలయు। పలుకవలయును బ్రియముగా, భాషణములు
పెద్దవారలఁ గడుగౌర, వింపవలయు। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 48

గీ. కార్యమేదేని సేయంగఁ, గడఁగినపుడు। పెద్దవారల యోచనఁ, బ్రీతితోడఁ
జేయుచుండిన నది జయ, సిద్ధినొందు। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ 49

గీ. ఆదరము సేయఁ గావలె దీనవాళి। మంచిదగునాయు తననోరు, మంచిదైన
మాటుమాటలు పల్కినఁ, జేటుగలుగు। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ, 50

గీ. ఎల్లరకు నిష్టుఁడయి చరి, యింపవలయు। నల్పతోనైన స్పర్ధ చే, యంగరాదు
సఖ్యముగనున్న కార్యముల్, చక్కఁబడును। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 51

గీ. పరులకలిమికి నాయాస, పడుట తగదు। తనకునన్నట్టి ధనముతో, మనఁగవలయు
తనివి గలిగినవాఁడు సు, దంబుఁగాంచు। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 52

గీ. ఎట్టివింతలు గల్గిన, నేమియయ్యె। పలదు దిగులొందనగులు భా, వంబునందు
గట్టి మనిగల్గువారలు, ఘనులు భువిని। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 53

గీ. కపటమొకయింత మదిలోనఁ, గలుగకుండ। నెల్లవారల కుశలంబు, నెదనగోరి
సుగుణధాములై యుందురు, సుజనులెపుడు। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ 54

గీ. బ్రతుకునన్నాళ్లునిలధర్మ, పథముఁద్రొక్కి। బ్రతుకవలయును సుఖముగాఁ, బ్రజలుధరను.
మంచికీర్తిని వహియించి, మనఁగవలయు। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 55

గీ. కలహములు గల్గియుందురు, ఖలజనాళి। పోరులను లేకయుందురు, బుధజనాళి
ఖలుల విబుధుల తీరు లీ, కొలదివగును। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 56

గీ. అపయశం బింతయును లేని, యట్టిబ్రతుకు। చాలు ఘనమైన సంపదైన, జగతిలోన
వరద వైకుంఠ వనమాలి, వాసుదేవ। విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 57

గీ. పెద్దలను బొడగాంచిన, భృత్యుపగిది।జేసి వందనంబులు భక్తి, సేయవలయు
వారు చిన్నలమే లేదఁ, గోరుకతన।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 58

గీ. పగలు హింసించును సతతంబు, భావమందుఁ।గోరుచుండెడి వారలు, శౌరి నీదు
కరుణకును బాత్రులగుదురు, కదనుకుండ।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 59

గీ భక్తితో నిన్నునమ్మిన, వారి కష్టి।బంధనములం తెగఁ గరము శు, భంబుగలుగుఁ
గర్తమూ నశించు విశ్రాంతి, కలుగు మదికి।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 60

గీ. అప్పులందునునింగిన, యట్టివాని।కన్న పాపాదులెటు రుచి, యగుఁ దలంప
నప్పు లేకుండ జీవించు, నతఁడు ఘనుఁడు।విగత భవపాశ తిరుపతి వేంకటేశ. 61

గీ. క్రూరమృగముల కనయంబు, దూరముగను।బొలఁగు భంగిని దుష్టుల, తోడమైత్రి
విడిచి చరియించుచుందురు, విబుధవరులు।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 62

గీ. కార్యమేదేనిఁ జేయుంగఁ, గడఁగినపుడు।విఘ్నములువచ్చి నంతనే, విడువరాదు
పట్టువల గల్గియుండిన, ఫలముకల్గు।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 63

గీ. ఆపదలయందుఁ దాలిమి, నందినట్టి।పురుషుఁడు జయమొందుఁ జివరకు, నలినసత్య
వీరుఁడౌ హరిశ్చంద్రుని, విధమున, ధర।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 64

గీ. తల్లిదండ్రుల వంకను, దయనుమాని।మెలఁగునట్టి కుమారుండు, గలుగ నేల
వానిజన్మంబు జన్మమా, వసుధలోన।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 65

గీ. తానుసత్కార్యములొనర్చి, తలఁపుఁగలిగి।యొరులనబ్బంగినడిపించు, చుందురెపుడు
జగతియందుఁ గొందఱుఘనుల్, సరసిజాక్ష।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ 66

గీ ఒరులకును బోధసేసెడి, దొక్కరీతి।యుర్విలోఁ దానునడచెడి, దొక్కరీతి
యైన నగుబాటునకుహేతు, వగుట నిజము।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 67

గీ. శక్తిగొలఁదిని నిన్నుతి, భక్తిఁగొలువ।వలయు; నూరక వ్యర్థంపు, వాదులేల
తలఁప ఫలమింతలేదు వా, దములవలన।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 68

గీ చెలఁగి యధికార మొక్కింత, గలిగియున్న।నాశ్రితులమీఁద నూరక, యలిగి వారిఁ
గష్టపెట్టుచు నుండినఁ, గలుగు చేటు।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 69

గీ. అధికుఁడనుసేను బదికింప, నల్పుఁడీతఁ।డనుచు బీదను నిరసించు, టనుచితంబు
దయయు దాక్షిణ్యమును మదిఁ, దలఁపవలయు।విగత భవపాశ తిరుపతి వేంకటేశ.

గీ. ముక్తిఁబొందఁగఁ గోరిన, పురుషవరులు।సంసృతిని గల్గు కష్టవా, సనలు లేక
ముక్తి కేగంగ నెట్టులౌ, పుదురు కృష్ణ।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 71

గీ కష్టసుఖములనెల్లఁ జక్కఁగ నెఱింగి।స్వానుభవముచే వైరాగ్య, సరణినొందు
పురుషవృషభుండు మోక్షంబుఁ, బొందుచుండు।విగత భవపాశ తిరుపతి వేంకటేశ.

గీ. నదులు ప్రవహించి ప్రవహించి, తుదకు జలధిఁ।జేరుభంగిని సంసృతిఁ, జేసి పిదప
నరుఁడు నినుఁజేరు నవలీల, నళిననాభ।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 73

గీ. ప్రజల సంసార వార్ధిలో, పలను మునఁగఁ।జేయుదువుగాద వారికి, శ్రేయ మొసఁగ
నందు మునిఁగి నిష్కామ మవని, యతఁడె ప్రోడ।విగత భవపాశ తిరుపతి వేంకటేశ. 74

గీ. అడవి తేజి పిచ్చలనిడి, నరుగునట్లు।మనసు స్వేచ్ఛగా నరుగంగ, మనుజుఁ డఖిల
కష్టములఁ బొందుచుండును, గగడగను।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 75

గీ. ఘనుఁడు తనదైన మనసును, దనకులోఁగ।యుండునట్టులు సేయుట, యుచితమగును
అటులగాకున్న నాపద, లావహిల్లు।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 76

గీ. శమదమాదులు గల్గిన, సజ్జనుఁడు।బత్తి నినుపతి కొనరించు, భంగి దనరఁ
జిత్త ముపచార మంత్రంబుఁ, జేయుచుండు।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 77

గీ. సేవకుండగు వానిని, క్షితితలమున।హద్దుమీఱక యుండంగ, నాపునటుల
ఘనుఁడు తనమానసము నాపఁ, గడఁగుచుండు।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ 78

గీ మనసె లోకంబు చుట్టంబు, మనసె భార్య।మనసె పుత్రులు భూములు, మనసెధనము
మనసె కష్టసుఖంబులు, మానవులకు।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 79

గీ. నాటకాదులఁజూడ మ, నంబు గల్గు।వార లచ్చోటి కనయంబుఁ, జేరుచుందు
రేంధంబు గానైన మ, హీనులకును।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 80

గీ. నాటకాదులఁజూడ మ, నంబు లేని।వార లచ్చోటి కెప్పుడుఁ, జేరరు గద
యిట్లె ధ్రువంబుగ లోకంబు, నధమునుమ్ము।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 81

గీ. ధనము మూలమౌఁ గద వసుం, ధరనుఁ దలఁప।ధనము లేకున్న నాలియుఁ, దన్నువిడుచు
ననెడి వాక్యంబు మననునం, దునుపవలయు।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ.

గీ. కౌస్తుభంబును వనమాల, కంధరమున।దనరి శంఖచక్రాది సా, ధనము లూని
యసురగణములఁ బరిమారు, వాజిలోఁ।విగత భవపాశ తిరుపతి వేంకటేశ. 83

గీ. వైనతేయరథంబుపై, వఱలునట్టి। నీలజలధరనిభగాత్ర, నిన్నుఁ గాంచి
నంతనే పాఱుదురు దైత్యు, లధిక భీతి।విగత భవపాశ! తిరుపతి, వేంకటేశ. 84

గీ ఎంతవేడిన నీకు నా, యెడ నొకింత।కరుణ గలుగ కయున్నది, కంజనేత్ర
కాదు న్యాయంబు నీకిది, కంసవైరి।విగత భవపాశ! తిరుపతి, వేంకటేశ. 85

గీ. పతితపావన నామంబు, క్షితిని సత్య।మొనరించి నన్నుఁ గావంగ, నతిరయమున
రమ్ము నే నతిపతితుండ, రాక్షసారి।విగత భవపాశ తిరుపతి వేంకటేశ. 86

గీ. తనదు మేలెఱుఁగోరుచు, ధరణి బీద।జనుల నాయాసపెట్టఁడు, సజ్జనుండు
చేతనైనంత సాయంబుఁ, జేయుచుండు।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 87

గీ. నీకొలిచు సర్వమర్త్యాళి, నీవదక్క।నన్యగతి లేదటంచు న, త్యంతభక్తిఁ
గొలుచువారి భాగ్యంబెన్న, నలవియగునె?।విగత భవపాశ తిరుపతి వేంకటేశ. 88

గీ. తనయువంతను బ్రేమతోఁ, దండ్రి తీర్చు।పగిది నీభక్తులగువారి, బాధలెల్లఁ
దొలఁగఁ జేయుదువుసుకృపఁ, దోయజాక్ష।విగత భవపాశ తిరుపతి వేంకటేశ 89

గీ. కమలలోచన శ్రీనాథ, గరుడగమన।భక్తవత్సల సర్వేశ, పద్మనాభ
యనుచు భజియింపవలయు ని, న్ననుదినంబు।విగత భవపాశ తిరుపతి వేంకటేశ.

గీ. న్యాయమార్గాన నరుఁడు ధ, నంబుఁగూర్చి।న్యాయమార్గాన సద్దాని, వ్యయము సేసి
మనుచు నుండిన నది కడు, మంచితనము।విగత భవపాశ తిరుపతి వేంకటేశ. 91

గీ భక్తమందార! లక్ష్మీశ!, భానుతేజ!।నిన్ను నమ్మితి దిక్కని, నెమ్మనమున
నన్ను మఱవక రక్షింపు, నలిననేత్ర।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 92

గీ. సంద్రమునఁగల్గు వీచుల, చందమునను।గలత వెట్టుచు నున్నని, కర్మజాల
ముల జనార్దన నన్ను బ్రోవు, ముదముతోడ।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 93

గీ నీవ రక్షకుఁడవు మఱి, నీవ దిక్క।టనుచు లోకనరుఁ జేరుట, లనుచితంబు
నూవె లోకవిభుండవై, నీవు దనర।విగత భవపాశ! తిరుపతి, వేంకటేశ. 94

గీ. సర్వధనమును బోయిన, సతియు సుతులు।పోయినను నెంతకష్టంబుఁ, బూనియున్న
నజ్జగింపరు ధర్మంబు, సజ్జనాళి।విగత భవపాశ! తిరుపతి, వేంకటేశ. 95

గీ హార మకుటంబు శిరమునం, దలరుచుండఁ।బసిడిపుట్టంబు మేనిపైఁ, బరఁగుచుండ
నొప్పు నిన్నుభజించెద, నోముకుంద।విగత భవపాశ! తిరుపతి, వేంకటేశ. 96

గీ. కంబుచక్రాది సాధనో, త్కరము నాల్గు।కరములందునఁ దాల్చి స, త్కరుణతోడ
భక్తులను బ్రోచుచుందువు, పరమపురుష।విగత భవపాశ! తిరుపతి వేంకటేశ. 97

గీ. రమణితో శేషుపైని నా, రదమునీంద్రు।పాట వినుచును హాయిగాఁ, బవ్వళించు
నీరజేక్షణ నామది, నిల్వుమయ్య।విగత భవపాశ తిరుపతి, వేంకటేశ. 98

గీ. పక్షివాహన! కౌస్తుభా, భరణ! పద్మ।నాభ! శ్రీవత్సలాంఛన!, నలిననేత్ర
దురితసంహార శ్రీనాథ, నరమృగేంద్ర।విగత భవపాశ! తిరుపతి, వేంకటేశ. 99

గీ పరమపూరుష! పరమేశ, హరి ముకుంద।పుండరీకాక్ష గోవింద, మురవిపక్ష
వందనంబులు గైకొను, వాసుదేవ।విగత భవపాశ! తిరుపతి, వేంకటేశ. 100

ఆ.వె. నిండుభక్తితోడ, బొండాడ సూర్యనా।రాయణుండు సేసె, నర్పణంబు
గీతశతక మొకటి, పీతాంబరా! దీని।వేడ్కతోడఁ బొందు, వేంకటేశ. 101

శ్రీ వేంకటేశ శతకము సంపూర్ణము.

తప్పొప్పుల పట్టిక.

పద్యముసంఖ్య.		పాదముసంఖ్య.		తప్పు.		ఒప్పు.
50	...	4	...	ధాతఁ	...	ధాత
55	...	2	...	గొడ్డలిఁ	...	గొడ్డటిఁ
76	...	1	...	గ్రావెము	...	గ్రాలెదు
78	...	9		సదానందమూర్తి		సదానందమూర్తీ

111 ఇది మూడవపాదముగా చదువునది.

యూయుగంబునఁ గల, యువనీసురాళికి సంతతిసామర్థ్య, మమరు చుండె

శ్రీ వేంకటేశశతకము

10	...	1	...	తనయొక్క	...	తనముద్దు